విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 02, జూన్ 2024

నాయిన్ చెరువు కట్టను కాపాడుకోకుంటే ఉద్యమిస్తాం-సీపీఐ

విశాలాంధ్ర-ప్యాపిలి : నంద్యాల జిల్లా, ప్యాపిలి నుంచి 44వ జాతీయ రహదారి ప్రక్కన కిలోమీటర్ దూరంలో ఉండే నాయిన్ చెరువుకట్ట స్థలాన్ని ఈనెల 4వ తేదీ లోపు తిరిగి ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు తర్వాత అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమాను ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, మండల కార్యదర్శి వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్ వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాపిలి శివారుల్లోని నాయిన్ చెరువు సర్వేనెంబర్ 896 లో మొత్తం చెరువు 20.80 ఎకరాలు ఉండేదన్నారు. ఈ స్థలాన్ని అనంతపురంకు సంబంధించిన పురుషోత్త రెడ్డి వెంచర్ వేసి ఆక్రమించాడని ఆరోపించారు. దీంతో 6 ఎకరాల్లోపు మిగిలిందని దీనికి ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుల హస్తం కూడా ఉందని వారు మండిపడ్డారు. చెరువుకట్ట అనేది భూగర్భ జలాలను పెంచేందుకు ఆనాడు ఏర్పాటు చేశారని, అంతే కాకుండా చెరువు ద్వారా రైతులు పంటలు పండించుకున్నారని, కానీ నాయకులు, అధికారులు, మామూలకు అలవాటు పడి అధికారులు ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు రాజకీయ నాయకుల హస్తాల్లో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువుకు రావాల్సిన నీరు మొత్తం రోడ్లమీదకు వస్తాయని, భూగర్భ జలాలు కూడా తగ్గుతాయని అధికారులు ప్రజలకు సేవకులుకానీ ప్రైవేటు వ్యక్తులకు రాజకీయ నాయకులు కాదని వారి అధికారాన్ని సీపీఐ నాయకులు గుర్తు చేశారు. తక్షణమే నాయన చెరువు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీపీఐ నాయకులు హెచ్చరించారు.

మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల మధ్య వాగ్వాదం

విశాలాంధ్ర-రుద్రవరం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి సిబ్బంది మధ్య శనివారం కార్యాలయంలోనే వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. తెలిసిన సమాచారం మేరకు 5 నెలల క్రితం గ్రామవార్డు సభ్యులకు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి సంబంధించి సంబంధిత ఉన్నతాధికారులు నిర్వహణ ఖర్చుల నిమిత్తం నిధులను మంజూరు చేసినట్లు తెలిసింది. దీనికి సంబంధించి హాజరుపట్టి ప్రకారం నిధులను వినియోగించాల్సి ఉంది. హాజరు పట్టి నిధులకు సంబంధించి ఓఅధికారి అడిగిన ప్రశ్నకు సిబ్బందికి ఆఅధికారికి మధ్య వాగ్వాదం నెలకొంది. ఇంతకీ ఆనిధులు ఏమైనట్లు, అన్న వాటిపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వంట ఏజెన్సీ పోటీల విజేత గుంప్రమానుదిన్నె



విశాలాంధ్ర -శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న వంట ఏజెన్సీలకు శనివారం మండల విద్యాశాఖ, వైద్యఆరోగ్యశాఖలు సంయుక్తంగా వంట ఏజెన్సీకు శిక్షణా మరియు పోటీ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శిరివెళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన ఈకార్యక్రమంలో వంట ఏజెన్సీల విధి విధానాలు, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, మంచి పౌష్టిక ఆహారం తదితర వాటి గురించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వంట ఏజెన్సీల మధ్య నిర్వహించిన పోటీలలో గుంప్రమానుదిన్నె మెయిన్‌స్కూల్ వంట ఏజెన్సీ వారికి మొదటి బహుమతి లభించిందని మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి తెలిపారు. ఇసుకపల్లి పాఠశాలకు ద్వితీయ, బోయలకుంట్ల పాఠశాలకు తృతీయ స్థానాలు దక్కించుకున్నారని ఆయన తెలిపారు. ఎంఈఓ నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శిరివెళ్ల ప్రభుత్వ వైద్యులు ముఖేష్, మాస్టర్ ట్రైనర్ ఆశారాణి, మధ్యాహ్న భోజన అనాలసిస్ ఖలీల్ భాషా, మరియు మధ్యాహ్న భోజన ఆపరేటర్స్ హబీబ్, సిఆర్‌పిలు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-డోన్ : టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి 58వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. 58 కేజీల కేక్ తెలుగుయువత, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు.అదేవిధంగా 58మంది టీడీపీ యువ నాయకులు రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, రోగులకు పళ్ళు బ్రేడ్లు పంపిణి చేశారు. సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడానికి డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల నుంచి టీడీపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

ఇంటర్ ఎంపిక జాబితా విడుదల

విశాలాంధ్ర-అవుకు: మండల కేంద్రమైన అవుకులోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాల నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఎంపికైన వారి జాబితాను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ హేమీమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెరిట్ కం రోస్టర్ ఆధారంగా ఒక గ్రూప్‌కి 40 మంది చొప్పున నాలుగు గ్రూపులకు 160 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన జాబితాను పాఠశాల నోటీసు బోర్డుపై ఉంచామని ఎంపికైన వారు కళాశాలలో చేరవచ్చన్నారు. వివరాల కొరకు కళాశాల పనివేళలో సంప్రదించాలని అన్నారు.

ప్రవేశం కొరకు ఆహ్వానం: ఆదర్శ పాఠశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి సంబంధించి 7,8,9వ తరగతిలో మిగిలిన సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ వెలువడిందని పాఠశాల ప్రిన్సిపల్ హేమీమా తెలిపారు. విద్యార్థులు ఈనెల 8 లోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకుని 9న జరిగే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలన్నారు.

తాగునీటి ఎద్దడికి ముందస్తు చర్యలు



విశాలాంధ్ర-చాగలమర్రి: మండల పరిధిలోని గ్రామాల్లో వేసవి కాలం లో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఎంపీపీ వీరభద్రుడు తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీఓ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి వీరభద్రుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు ఆశీర్వాదమ్మ, రఫి, ఏఓ రంగ నేతాజి, పశువైద్యాధికారులు సాయిబాబా, దీపాకుమారి, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, జగ్గయ్య, ఎంపీటీసిలు, సర్పంచ్‌లు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేద ముస్లిం వధువు పెళ్లికి మంచం బహుకరణ

విశాలాంధ్ర - నంద్యాల : మాసూల్దార్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ, నంద్యాల వారి ఆధ్వర్యంలో పేద ముస్లిం వధువు పెళ్లికి మంచాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ జగజ్జననినగర్‌కు చెందిన పేద ముస్లిం వధువుకు పెళ్లి కానుకగా మంచం బహుకరించడం జరిగిందని, ఫరూక్ నగర్‌కు చెందిన వధువుకు బియ్యం ఇవ్వడం జరిగిందన్నారు. పేదల వివాహాలకు తన వంతు సాయంగా సేవా కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఫరూక్ మాట్లాడుతూ ఎవరైనా పేదవారు ఉన్నట్లయితే తమను సంప్రదిస్తే తమ సొంత ఖర్చులతో సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు



విశాలాంధ్ర-నంద్యాల : ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా నిలువరించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాససెంటర్, గాంధీ చౌక్, ముల్లాన్ పేట, ఆత్మకూరు బస్టాండ్, ఫరూకనగర్, సిటి బస్‌స్టాండ్, పద్మావతినగర్, టెక్కె తదితర ప్రాంతాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈనెల 6 వరకు ఎలక్షన్ కోడ్ తో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ కూడా అమలులో ఉంటుందన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి హింసాత్మక చర్యలకు పాల్పడితే అట్టి వారిపై పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజలందరూ సంయమనం పాటిస్తూ, పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

తెరుచుకోని ముత్తలూరు పశువైద్యశాల

విశాలాంధ్ర-రుద్రవరం: పాడి పరిశ్రమను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న పాడి రైతులకు అందుబాటులో ఉండి వారి మూగజీవాలకు వైద్యసేవలు తక్షణమే అందించేందుకు గ్రామాలలోనే వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలను అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచే విధంగా అక్కడ విధులు నిర్వహించే వైద్యాధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ముత్తలూరు గ్రామంలో వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని ముత్తలూరు గ్రామంలోని పాడి రైతులకు చెందిన తెల్లజాతి, నల్లజాతి,పశువులతో పాటు సన్నజాతి మూగజీవాలకు జబ్బు చేస్తే వాటికి వైద్యం చేయించుకునేందుకు రైతులు జీవాలను తోలుకొని వైద్యశాలకు వెళితే వేసిన తాళాలను తీయకపోవడంతో ఏమి చేయాలో తెలియక తమ మూగజీవాలను వెనక్కు తోలుక పోవాల్సిన దుస్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నారు. ఇక్కడ జూనియర్ వెటర్నరీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే ఇక్కడికి వచ్చి వెళుతుంటారు తప్ప రైతులకు ఇక్కడే ఉండి సేవలను అందించడం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గ్రామంలోనే మూగజీవాలకు వైద్య సేవలు అందించకపోతే చుట్టుపక్కల ఉన్న నక్కల దిన్నె ,నల్లవాగుపల్లె గ్రామాలలోని మూగజీవాల పరిస్థితి ఏమిటని అంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారి పాడి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు పాడి రైతులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాడి రైతులకు చెందిన మూగజీవాలకు వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

రైతులకు విత్తన..ఎరువులు పంట రుణాలు అందజేయాలి

విశాలాంధ్ర-ఆత్మకు రూరల్: ఆత్మకూరు తాలూకాలో రాబోయే వర్షాకాల దృశ్య రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు అందజేస్తూ సహకార బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలను అందజేసి ఆదుకోవాలని నకిలీ విత్తనాల ముఠా నాయకుడికి తొత్తుల పని చేస్తున్న వ్యవసాయ అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆత్మకూరు సీపీఐ తాలూకా కార్యదర్శి టీ.ప్రతాప్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాల ముఠా నాయకుడికి వ్యవసాయ అధికారులు పూర్తి సహకరించడం వల్ల నకిలీ విత్తనాలు అరికట్టడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు.నంద్యాల జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు నకిలీ విత్తనాలు సరఫరా జరుగుతున్నాయని మొన్ననే కోట్ల రూపాయల నకిలీ విత్తనాలను కర్నూలు జిల్లా అధికారులు పట్టుకోవడం జరిగిందని నకిలీ విత్తనాల వల్ల రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతున్న వాటిపై దృష్టి సాదిచడంలో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని నంద్యాల పట్టణంలో నకిలీ మందులు కూడా విక్రయాలు జరుగుతున్నాయని తూతూ మంత్రంలా అధికారులు షాపులను తనిఖీ చేస్తున్నామని చెప్పారు మరోవైపు నకిలీ విత్తనాలు, నకిలీ మందులు రైతులకు సరఫరా జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలు మందులను అరికట్టేందుకు సకాలంలో చర్యలు చేపట్టి రైతులను ఆదుకునేందుకు విత్తనాలను ఎరువులను సబ్సిడీలో సరఫరా చేస్తూ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు ఇప్పించేందుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కేజీ రోడ్డు అమాలి వర్కర్స్ ఏఐటీయూసీ నాయకులు చాంద్ భాషా, రజాక్ మియా, ఖాదర్ వలీ, అన్వార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఓ..వెంకటేశా.. ఈ కంపు ఏమిటి..!

- ముఖ ద్వారం వద్దే దిబ్బగా వేసిన తినుబండారాల వ్యర్థపదార్థాలు
- దుర్వాసన వెదజల్లుతుండడంతో అవస్థలు పడుతున్న భక్తులు

విశాలాంధ్ర-రుద్రవరం: మండల కేంద్రానికి సమీపంలో అప్పనపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలోని వాసాపుర వెంకటేశ్వర స్వామి గుడి వద్ద దుర్వాసనతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తాదులు వ్యయప్రయాసాలనుకు ఓర్చుకొని తరలి వచ్చి శ్రీనివాసునికి ముక్కులు చెల్లించుకుందామనివస్తే గుడిలో భక్తులకు ఏర్పాటు చేసిన అల్పాహారం, తిను బండారాలు తిన్నభక్తులు గుడిబయట ముఖ ప్రాంగణం వద్దే పడవేయడం దారుణం. వ్యర్థపదార్థాల దిబ్బలు తలపించేలా కనిపించడంతో పాటు గుడి ముఖద్వారం వద్ద మురుగు నీరు కుంటను తలపిస్తూ దుర్వాసన వెదజల్లుతుండటంతో వచ్చిన భక్తాదులు తమ ముక్కులను మూసుకొని గుడిలోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని భక్తులుఆరోపిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి వేలాదిగా వెంకటేశ్వరుని సన్నిధిలోకి వచ్చే భక్తులకు కనీస సదుపాయాలు లేకపోవడంతో కాలకృత్యాలను గుడి చుట్టూ తీర్చుకునే దౌర్భాగ్య స్థితి ఏర్పడిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇంత జరుగుతున్న ఆలయ నిర్వహకులు ఏమీ పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఏడుకొండలవాడా వెంకటే శా ఈదుస్థితి నుండి నీవే కరుణించవయ్యా అంటూ భక్తులు వేడుకుంటున్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని మాస్టర్ ట్రైనర్ రామలక్ష్మమ్మ, ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖరయ్యలు నిర్వాహకులకు సూచించారు. శనివారం స్థానిక మోడల్ స్కూల్ నందు భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులతో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజనం తయారీలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలకువలు, వ్యక్తిగత పరిసరాల శుభ్రత, ప్రాముఖ్యతపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు. సోమవారం నుండి శనివారం వరకు రోజు మెనూ ప్రకారం వంటకాలు తయారుచేసి తినిరుచి చూడాలని, ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలన్నారు. మండల పరిధిలో 57 మంది ఏజెన్సీ నిర్వాహకులు ఉండగా కేవలం 27 మంది మాత్రమే హాజరయ్యారు. హాజరైన వారిలో కూడా కొందరు నిర్వాహకులు కాకుండా వేరే వారిని శిక్షణకు పంపడం కొసమెరుపు. కార్యక్రమంలో సిఆర్పిలు సిద్ధమ్మ, లక్ష్మీదేవి, లక్ష్మీరెడ్డిలు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన అందించాలని మండల విద్యాధికారి అబ్దుల్ కలాం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు ఎంఈఓ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల మిడ్‌డే మీల్స్ ఏజెన్సీ నిర్వాహకులకు గోరుముద్దపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా మిడ్ డే మీల్స్ ఏజెన్సీస్ మానిటరింగ్ ఆఫీసర్ అజ్మతుల్లా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. సుచి శుభ్రతను పాటిస్తూ రుచికరంగా ఎలా వండాలి, ఏఏ పోషకాలు విద్యార్థులకు అవసరమో తెలుసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని వందకు వందశాతం విద్యార్థులు ఉపయోగించుకునేలా చూడాలని దీంతో ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థులతో సంఖ్య పెరుగుతుందన్నారు. అనంతరం ఏజెన్సీ నిర్వాహకులకు వంట పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రథమ బహుమతి అంకిరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు, ద్వితీయ బహుమతి ఏపీ మోడల్‌స్కూల్, తృతీయ బహుమతి కొలిమిగుండ్ల జెడ్పి హెచ్ఎస్ స్కూల్, 4వ బహుమతి కనకాద్రిపల్లె మెయిన్ స్కూల్, 5వ బహుమతి చింతలాయిపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్, అరో బహుమతి కొలిమిగుండ్ల ఎస్సీ పాఠశాల నిర్వాకులు పొందారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది జయలక్ష్మి అకౌంటెంట్ కాంతారావు సిఆర్పి మద్దిలేటి, ఆర్ పి గా ప్రధానోపాధ్యాయులు సుంకన్న పాల్గొన్నారు.

వన్య ప్రాణుల దాహార్తి తీర్చేందుకే ఫర్కులేషన్ ట్యాంక్ నిర్మాణం



విశాలాంధ్ర-చాగలమర్రి : నల్లమల అడవుల్లో వన్యప్రాణులకు దాహార్తి తీర్చేందుకు పర్కు లేషన్ ట్యాంకు నిర్మాణం చేపట్టినట్లు డి.వని పెంట సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం అటవీ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు డి.వనిపెంట అటవీ సెక్షన్‌లోని నిచ్చన్లబావి ప్రాంతంలో రూ.50 వేలతో ఫర్కులేషన్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామన్నారు. ఇందులోకి సాంబార్ బేస్ క్యాంపు దగ్గర ఉన్న బోరుబావి నుంచి సోలార్‌సిస్టంతో నీరును పైపు లైన్ ద్వారా పర్కులేషన్ ట్యాంకులో నింపుతున్నా మన్నారు. వేసవిలో ఈనీటిని అడవిలోని వివిధ రకాల జంతువులుతాగినట్లు ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో దృశ్యాలు నమోదు అయ్యాయన్నారు. అలాగే వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సాసర్ ఫీట్స్‌లో నీరు ఎప్పటికప్పుడు నింపుతూ జంతువుల దాహార్తిని తీర్చుతున్నామన్నారు. ఏఅటవీ ప్రాంతంలో లేని విధంగా మొట్టమొదటిసారిగా రుద్రవరం అటవీరేంజ్ పరిధిలోని డి. వనిపెంట అటవీ సెక్షన్‌లోని నిచ్చెన బావి ప్రాంతంలో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. తరచూ ఈ ప్రాంతాలు సందర్శిస్తూ వన్యప్రాణుల మనుగడకు అటవీ సంరక్షణ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీట్ ఆఫీసర్లు మదన గోపాల్, సుభాష్ ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ఆత్మకూరులో పోలీసుల మాక్ డ్రిల్

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : అవాంఛనీయ ఘటనలు, అల్లరి మూకలను అదుపు చేయడం, ఘర్షణల వంటి వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలి అనే అంశాలపై పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆత్మకూరు మండలంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 4న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎక్కడైనా శాంతి భద్రతల సమస్యఉత్పన్నం అయినప్పుడు అల్లరి మూకను ఏవిధంగా అదుపు చేస్తూ చెదరగొట్టాలో తెలియజేస్తూ ఆత్మకూరులోని గౌడ్‌సెంటర్ వద్ద జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు మాబ్ ఆపరేషన్- మాక్ డ్రిల్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు అనంతరం ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక చర్యలు చోటు చేసుకున్న ఎలాంటి చర్యలు తీసుకోవాల్సి అనే అంశంపై కళ్ళకి కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా చూపించడం జరిగిందన్నారు. అల్లరి చేసే అల్లరి మూకలు ఏవిధంగా సంఘటనా స్థలం నుంచి తరిమికొట్టాలో, విధ్వంసానికి ప్రయత్నించే వారిని అణచివేసి, పరిస్థితులను ఏవిధంగా అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎలా నడుచుకోవాలో, గాయపడిన వారికి చికిత్స అందించడం, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం వంటి సన్నివేశాలు కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించామన్నారు. ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యేంతవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, అలాగే సెక్షన్ 144 సిఆర్పిసి, సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ కూడా అమలులో ఉందని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి హింసాత్మక చర్యలకు పాల్పడితే అట్టి వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో జిల్లా ప్రజలకు తెలియజేసేందుకు, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ధన, మాన, ప్రాణ నష్టం వాటిల్లకుండా చేపట్టే చర్యలను పోలీసులు మాక్‌డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. ఈ మాక్ డ్రిల్ లో మొదటగా పోలీసులు, అల్లరి మూకల మధ్య గొడవలు జరిగిన విషయంలో కల్పిత పాత్రలతో పోలీసులు ఆందోళన కారులుగా వేషం వేసి రాళ్లు విసిరినట్లు చేశారు. అనంతరం అల్లరి మూకలపై పోలీసులు టియర్ గ్యాస్, తుపాకులతో ఫైరింగ్, వజ్ర వాహనంతో ఫైరింగ్, లాఠీచార్జీ చేసి కర్నూలు పోలీసులు మాక్ డ్రిల్ చేపట్టారు. ఈసందర్భంలో ఒక అల్లరిమూక కిందపడి గాయపడినట్లు స్ట్రెక్చర్ పై అంబులెన్సులో పోలీసులు తీసుకెళ్ళినట్లు వంటి దృశ్యాలను ఆసక్తికరంగా చిత్రీకరించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస రావుతో పాటు అడిషనల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఆత్మకూరు టౌన్ సిఐ లక్ష్మీనారాయణ, రూరల్ సీఐ నాగభూషణం, ఆత్మకూరు ఎస్సై నారాయణరెడ్డి, పాములపాడు ఎస్సై అశోక్, వెలుగోడు ఎస్సై భూపాలుడు, కొత్తపల్లి ఎస్ఐ హరిప్రసాద్ సాయుధ బలగాలు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో విత్తనాలు..ఎరువులు అందజేయాలి -సీపీఐ



విశాలాంధ్ర-డోన్: రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందజేస్తూ సహకార బ్యాంకు ద్వారా రాయితీ రుణాలు అందజేసి ఆదుకోవాలని,నకిలీ విత్తనాల ముఠా నాయకుడికి తొత్తుల పని చేస్తున్న వ్యవసాయ అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి సీపీఐ మండల కార్యదర్శి ఎస్.పులిశేఖర్,పట్టణ కార్యదర్శి నారాయణ, సహాయ కార్యదర్శులు వరదరాజులు, హుస్సేన్ పీరా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాల ముఠా నాయకుడికి వ్యవసాయ అధికారులు పూర్తి సహకరించడం వల్ల నకిలీ విత్తనాలు అరికట్టడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు నకిలీ విత్తనాలు సరఫరా జరుగుతున్నాయని మొన్ననే కోట్ల రూపాయల నకిలీ విత్తనాలను కర్నూలు జిల్లా అధికారులు పట్టుకోవడం జరిగిందని, నకిలీ విత్తనాలతో రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతున్న వాటిపై దృష్టి సారించడంలో వ్యవసాయాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.నంద్యాల పట్టణంలో నకిలీ మందులు కూడా విక్రయాలు జరుగుతున్నాయని తూతూ మంత్రంలా అధికారులు షాపులను తనిఖీ చేస్తున్నామని చెప్తున్నా, మరోవైపు నకిలీ విత్తనాలు, నకిలీ మందులు రైతులకు సరఫరా జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలను మందులను అరికట్టేందుకు సకాలంలో చర్యలు చేపట్టి రైతులను ఆదుకునేందుకు విత్తనాలు ఎరువులను సబ్సిడీలో సరఫరా చేస్తూ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు ఇప్పించేందుకు చొరవ చూపాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

అధిక ధరకు అమ్మితే చర్యలు తప్పవు



విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: విత్తనాలు నిర్ణీత ధరకంటే అధిక ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని డోన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అశోక వర్ధన్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి డి.విష్ణువర్ధన్‌రెడ్డిలు హెచ్చరించారు. శనివారం పట్టణంలో పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. పలు రికార్డులు పరిశీలించారు.తగిన ధ్రువపత్రాలు లేని విత్తనాల డీలర్లకు రూ.3,09,312లు అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు.

4న ఓట్ల లెక్కింపులో టీడీపీదే గెలుపు



విశాలాంధ్ర- కోవెలకుంట్ల: ఈనెల 4న లెక్కించనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీ సాధించి అధికారం చేపడపతుందని ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. **మండల కేంద్రమైన** కోవెలకుంట్లలో ఆయన స్వగృహంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 13న జరిగిన **సార్వత్రిక ఎన్నికల్లో** జగన్మోహన్‌రెడ్డి రాజకీయ జీవితానికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు లెక్కించబోవు ఉద్యోగస్తుల పోస్టల్ బ్యాలెట్ ద్వారా మొట్ట మొదటి పునాది రాయిని ఆపార్టీ విజయానికి వేయబోతున్నారు.ఆ తర్వాత లెక్కించబోవు ఈవీఎం ఓట్ల ద్వారా తెలుగు రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ పుట్టుక నుండి తెలుగు దేశానికి అండగా ఉన్నటువంటి బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలయొక్క ఓటును తెలుగుదేశానికి వేసి ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును నిర్మించుకొనుటలో వారి యొక్క చిత్తశుద్ధిని మరొకసారి నిరూపించుకోబోతున్నారు. 4న లెక్కించబోవు ప్రతిఒక్క రౌండ్ వైసీపీ, జగన్మోహన్‌రెడ్డి యొక్క రాజకీయ జీవితానికి శాశ్వతంగా భూస్థాపితం చేయడంతో పాటు తెలుగునాట సుస్థిరమైన పరిపాలన తీసుకురావడం జరుగుతుందన్నారు.టీడీపీ అఖండ మెజార్టీతో పాటుగా 130 కి పై స్థానాలను కైవసం చేసుకోబోతుందని గడ్డం రామకృష్ణారెడ్డి వెల్లడించారు.

ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి



విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరని నందికొట్కూరు పోస్టల్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పోస్టల్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న మౌలీశ్వర రెడ్డి డోన్‌కు బదిలీ అయిన సందర్భంగా శనివారం స్థానిక పోస్ట్ ఆఫీస్‌లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాఘవేంద్ర మాట్లాడుతూ మౌలీశ్వర రెడ్డి చేసిన సేవలను కొనియాడారు.కాగా ఆళ్లగడ్డ నూతన పోస్టల్ ఇన్స్పెక్టర్‌గా రామనాథ్ బాధ్యతలు తీసు కున్నారు.ఈకార్యక్రమంలో రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ సూర్యనారాయణ రెడ్డి, పోస్ట్ మాస్టర్లు జాకీర్ హుస్సేన్, శ్రీనివాసులు, భాస్కరరావు, పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎంపీ అభ్యర్థి శబరి పూజలు

విశాలాంధ్ర-నంద్యాల: ప్రజలందరికి మంచి జరగాలని శ్రీఆంజనేయ స్వామి కి పూజలు చేశామని, ప్రజల బాగుకోరే టీడీపీ ప్రభుత్వం రాబోతుందని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ శబరి అన్నారు. శని వారం నంద్యాల ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని పురాతన శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవ పూజల్లో ఆమె పాల్గొని స్వామి వారికీ విశేషపూజలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చెన్నా వెంకటేశ్వర్లు శబరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పాలకగా, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బయ్య శర్మ శ్రీఆంజనేయ స్వామికి, మూలవిరాట్ శ్రీఆంజనేయస్వామికి, ఆలయ ప్రాంగణంలోని శ్రీ కోదండ రామస్వామి, శ్రీరాఘవేంద్రస్వామి, కోరిన కోర్కెలు తీర్చే బిల్వ వృక్షం, శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అర్చన, హారతి, విశేష పూజలు చేసి అర్చకులు శబరిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండేలా శ్రీఆంజనేయస్వామి దీవించాలని హనుమాన్ జయంతి సందర్భంగా విశేష పూజలు చేశామని తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 02 , జూన్ 2024

డీఈఓపై వస్తున్న అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ పై వస్తున్న అవినీతి ఆరోపణల పై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల తనిఖీలు నిర్వహించకుండా ఇష్టానుసారంగా మాస్ కాపీ జరిపించడానికి ఓపెన్ స్కూల్ యాజమాన్యాల నుండి లక్షల రూపాయలు ముడుపులు అందుకున్నారని ఆరోపణలు వస్తున్నాయని, ఓపెన్ స్కూల్ యాజమాన్యాలు డీఈఓ ను సాకుగా చూపించి విద్యార్థుల నుండి రూ10వేల నుండిరూ12వేల వరకు దండుకుంటున్న వాటిని అరికట్టడంలో డీఈఓ ఉదాసిన వైఖరి చూస్తే అనేక అనుమానాలకు తావిస్తుందని ఆయన ఆరోపించారు. నగరంలో కొన్ని కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్లో పేర్లతో ప్రభుత్వ అనుమతులు లేకుండానే అడ్మిషన్లు నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవలసిన జిల్లా విద్యాశాఖ అధికారి స్కూళ్లను విజిట్ చేయకుండా సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్నా ఆరోపణలు ఉన్నాయన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు పుస్తకాల దుకాణాల మాదిరి బుక్స్, యూనిఫాము, బూట్లు తీసుకోండి అంటూ టీచర్ల ద్వారా విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్లు చేస్తూ వ్యాపారం చేస్తా ఉంటే వీటిని అరికట్టడంలో కూడా జిల్లా విద్యాశాఖ అధికారి పూర్తిగా వైఫల్యం చెందడమే కాకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తుగా మారాడని అనేక ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. డీఈఓ పై సమగ్ర విచారణ జరిపించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా డీఈవో అవినీతి ఆరోపణలపై ప్రత్యక్ష ఆందోళన చేపడతామని ఆయన పేర్కొన్నారు.

కేశవరెడ్డి,నారాయణ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలి - విద్యార్థి సంఘాల డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : కేశవరెడ్డి, నారాయణ, విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఎ, పీడీఎస్యూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నగరంలో బుధవార పేటలో ఉన్న నారాయణ పాఠశాలలో అక్రమ అడ్మిషన్లనుఅడ్డుకొని పాఠ్యపుస్తకాలతో ధర్నానిర్వహించారు. కృష్ణా నగర్‌లోని కేశవరెడ్డి పాఠశాల ముందు అక్రమ అడ్మిషన్లకు నిరసనగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగ రాజు పీడీఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు రమణలు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఇప్పటికే అనేక విద్యాసంస్థలు విద్యను పూర్తిగా భ్రష్టు పట్టిస్తూ ఉన్నాయని ఎక్కువగా నారాయణ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా పాఠశాలలు నడుపుతూ పాఠ్యపుస్తకాలు అమ్ముకుంటా ఉన్నారన్నారు. కేశవరెడ్డి విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి ముందస్తు అడ్మిషన్లు చేస్తూ ముందున్నటు వంటి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి వేధిస్తూ ఉన్నారని ఫీజులు ముందుగానే కట్టాలని లేకపోతే టీసీలు తీసుకుపోండి అని తెగేసి చెప్తా ఉన్నారన్నారు.వాటితో పాటు కేశవరెడ్డి విద్యా సంస్థలకు కృష్ణ నగర్ లో ఉన్నటువంటి పాఠశాలకు కనీసం ఆట స్థలం కానీ ఎటువంటి మౌలిక వసతులు లేవని బుధవారపేటలోని నారాయణ పాఠశాలలకు కూడా ఆటస్థలం, పార్కింగ్ ప్లేస్‌లు కానీ మౌలిక సదుపాయాలు కానీ ఏమీ లేవని ఇటువంటి వాటిని వెంటనే గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకపోయినా అక్రమంగా అడ్మిషన్ కొనసాగిస్తున్నారన్నారు. టెక్నో, ఈటెక్నో, ఒలంపియాడ్, మెడికల్, సిఓ కోర్సులపేరుతో అక్రమ ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అంగట్లో సరుకుల్లాగా పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, దుస్తులు అమ్ముతూ విద్యాలయాలని వ్యాపార సంస్థగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా నారాయణ, కేశవరెడ్డి పాఠశాలలు కూడా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేపిస్తూ పెద్దపెద్ద కటౌట్లు వేసుకొని కరపత్రాలు పంచుకుంటూ విద్య చట్టాన్ని పూర్తిగా నాశనం చేస్తున్నారని అలాంటి విద్యా సంస్థలపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫీజులు నియంత్రణ చట్టం అమలు చేయాలని, అక్రమ అడ్మిషన్లు అరికట్టాలన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామని ఉద్యమాల్లో ఏమి జరిగినా కూడా నైతిక బాధ్యత డీఈవో వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్ర మంలో పీడీఎస్యూ నగర అధ్యక్షులు దామోదర్ ఏఐఎస్ఎ నగర కార్యదర్శి నాని ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అజయ్, అభి, ఉదయ్‌యాదవ్, వరుణ్, వెంకట్ యాదవ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- వెల్దుర్తి: మండల కేంద్రమైన వెల్దుర్తిలోని విత్తన దుకాణములు ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణాల్లోని రిజిస్టర్లను, స్టాకుబోర్డులు, లైసెన్స్‌లు, అనుమతి పత్రాలు, గోడౌన్‌ల్లోని విత్తన నిల్వలు, విజిలెన్స్,రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ వారి ఆదేశాల మేరకు సీఐ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, కర్నూలు పి.టి. కేశవరెడ్డి, డిఈఈ విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్, కర్నూలు.పి.చంద్ర శేఖర్‌రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాష తనిఖీ నిర్వహించారు. బాలాజీ సీడ్స్, పెస్టి సైడ్స్ దుకాణంలో స్టాకు రిజిస్టరులో నమోదు చేయని నవభారత్ కాంపెనీకి చెందిన 414 ఆముద విత్తన పాకెట్లు వాటి ధర సుమారు రూ.329, 130-00 అమ్మకాలు తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. రైతులకు తప్పనిసరిగా లాట్ నెంబరు, ఇతర సమాచారాన్ని కనబరుస్తూ రశీదివ్వాలని ఆదేశించారు. అనుమతి లేని విత్తనాలు రైతులకు అమ్మితే వారిపై విత్తన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నిర్ణీత ధరకు మించి రైతులకు విత్తనాలు విక్రయించ రాదని ఆదేశించారు.

సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు

4న కర్నూలులో ట్రాఫిక్ మళ్ళింపు ఎస్పీ కృష్ణకాంత్

విశాలాంధ్ర-కర్నూలు : ఈనెల 4న కర్నూలు నగరంలోని రాయలసీమ యూనివర్సిటీ దగ్గర సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్నిరకాల భద్రత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు.రాయలసీమ యూనివర్సిటిలో కట్టుదిట్టమైన భద్రత మధ్య, సీసీ కెమెరాల నిఘా నీడలో ఈనెల 4న కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. ఈనెల 4న వర్సిటి లెక్కింపు కేంద్రం పరిసరాల్లో ట్రాఫిక్ మళ్ళింపు పై జిల్లా ఎస్పీ ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ఓట్ల లెక్కింపుకు వచ్చే వారు వారి వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ ప్రదేశాలను కేటాయించారు. ఈనెల 4న ఉదయం నుండి ట్రాఫిక్ మళ్ళింపును దృష్టిలో ఉంచుకుని కర్నూలు పట్టణ ప్రజలు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని కోరారు. కర్నూలు పట్టణ ప్రజలు ఈనెల 4న ట్రాఫిక్ మళ్లింపునకు పోలీసు వారికి సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. 4న ఉదయం 4 గంటల నుండి నంద్యాల చెక్‌పోస్టు వైపు నుండి రాయలసీమ యూనివర్సిటీ నంద్యాల రోడ్డుకు వచ్చే వాహనాలు కేవలం 8అసెంబ్లీ నియోజకవర్గాలు మరియు పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల లెక్కింపు విధుల్లో ఉండే సిబ్బంది,సంబంధిత అధికారులు, నియోజకవర్గ అభ్యర్థులు వారి ఏజెంట్ల యొక్క వాహనాలకు మాత్రమే అనుమతి ఉన్నదన్నారు. నంద్యాల చెక్ పోస్టు, జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ, 100 అడుగుల దిన్నెదేవరపాడు-నంద్యాల రోడ్డు, బి.తాండ్రపాడు రోడ్డు, పసుపుల రోడ్డు వైపు వెళ్ళే ఇతర వాహనదారులకు అనుమతి లేదు. నంద్యాల చెక్ పోస్టు నుండి బి.తాండ్రపాడు, నన్నూరు టోల్‌ప్లాజా, నంద్యాల వైపు వెళ్ళే వాహనదారులు మరియు బద్రీనాథ్ నగర్, మారుతి మెగాసిటి, శిల్పా టౌన్ షిప్ లకు సంబందించిన కాలనీ వాసులు, నంద్యాల చెక్ పోస్టు-రాయలసీమ యూనివర్సిటీ మెయిన్ రోడ్డులో కాకుండా దిన్నెదేవరపాడు, మిలిటరీ క్యాంటీన్, బిర్లా జంక్షన్ మరియు జొహరాపురం రోడ్డు వైపుగా వెళ్ళవచ్చున్నారు.నంద్యాల వైపు నుండి కర్నూలు పట్టణానికి వచ్చే ఆర్.టీ.సి. బస్సులు మరియు ఇతర వాహనాలు నన్నూరు టోల్ గేటు, ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా గుత్తి పెట్రోల్ బంకు,చెన్నమ్మ సర్కిల్, బళ్ళారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండు వైపు లేదా కర్నూలు పట్టణంలోకి వెళ్ళవచ్చును.హైదారబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు యథావిధిగా కర్నూలు వైపు రావచ్చు. వెళ్ళవచ్చును. నందికొట్కూరు, ఆత్మకూరు, శ్రీశైలం, విజయవాడకు కర్నూలు వైపు నుండి వెళ్ళే ఆర్టీసి బస్సులు ఇతర వాహనదారులు యథావిధిగా వెళ్ళవచ్చును. రావచ్చును. డోన్ వైపుకు కర్నూలు నుండి వెళ్ళే ఆర్టీసి బస్సులు ఇతర వాహనాదారులు యథావిధిగా వెళ్ళవచ్చును. రావచ్చును. 4న ఓట్ల లెక్కింపు ఉన్నందున నంద్యాల వైపు నుండి కర్నూలు వైపు వచ్చే వాహనదారులు , దూర ప్రాంతాల్లోని తమకు సంబంధించిన వారికి, బంధువులకు కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ మళ్ళింపు ఉన్నదని విషయం తెలియజేసి, వారి మార్గం సుగమం చేసుకోని ప్రయాణించి పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీవెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, కర్నూలు డిఎస్పీ విజయశేఖర్ , కర్నూలు స్పెషల్ బ్రాంచ్ సిఐ నాగరాజ్ యాదవ్, కర్నూలు తాలుకా సిఐ శ్రీధర్, కర్నూలు ట్రాఫిక్ సిఐ గౌతమి ఉన్నారు.

ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి - ఎస్టీయూ

విశాలాంధ్ర-ఆదోని రూరల్: గత నెల 13న ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలలో విధులకు హాజరు కాని ఉపాధ్యాయులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని రాష్ట్ర కౌన్సిలర్ మహదేవప్ప డిమాండ్ చేశారు. శనివారం ఎస్టీయూ భవన్లో ఆదోని,కౌతాళం ఎస్టీయు ముఖ్య నాయకుల సమావేశం ఆదోని మండల అధ్యక్షుడు చింతకుంట రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.సాధారణ ఎన్నికల్లో ఉపాధ్యాయులకు పిఓపిఓఓపిఓ విధులను వేయడం జరిగిందని, కొందరి ఉపాధ్యాయుల ఆరోగ్య పరిస్థితులు సహకరించకపోవడంతో, మహిళా ఉపాధ్యాయులు చంటి పిల్లల ఆరోగ్యం సరిగా లేనందున హాజరు కాలేక పోయారని తెలియజేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులకు సస్పెన్షన్ వేటువేయడం సరైంది కాదన్నారు. సస్పెన్షన్ వేటును ఎత్తివేయాలని కోరారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసీ.సుంకన్న మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రంజాన్ విషయంలో ఒక్కోజిల్లాలో ఒక్కోవిధంగా ఉందని రాష్ట్ర మంతట ఒకేలా ఉండేటట్లు చర్యలు తీసుకొని కర్నూలు జిల్లాలో ఎక్కువ, తక్కువలను సరి చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి గోపాల్, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు,మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, వైశాధికారి షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజు నీటి నాణ్యత పరీక్షలు చేయాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అతిసార ప్రభులుతున్న దృష్ట్యా కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని మొత్తం 137 వార్డు సచివాలయాల్లోని ప్రాంతాల్లో సరఫరా అయ్యే తాగు నీటి శ్యాంపిల్స్‌ను ప్రతిరోజు వార్డు సచివాలయ అమినిటీ కార్యదర్శులు క్షుణ్ణంగా నీటి పరీక్షలు చేయాలంటూ కమీషనర్ ఏ.భార్గవ్‌తేజ ఆదేశించారు.శనివారం నగర పాలక కమీషనర్ భార్గవ్‌తేజ తాగునీటి సరఫరాపై వాటర్ వర్క్స్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించి క్షేత్రస్థాయిలో మంచినీటి సరఫరా పై ఏప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ మునిసిపల్ సిబ్బంది చేసే నీటి నమూనా పరీక్షలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను సూచించారు. క్లోరినేషన్ శాతాన్ని, నీటి నాణ్యత పై ఏవైనా సందేహాలు వస్తే వెంటనే ఆ నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం హెడ్ వాటర్ వర్క్స్ లోని ప్రత్యేక ల్యాబ్‌కు పంపించాలని ఆదేశించారు. నగర వాసులకు శుద్ధ జలం అందించడమే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరు...!

విశాలాంధ్ర-చిప్పగిరి: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని దేగుల హాలు సర్పంచ్ నీలకంత అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గం కూటమి టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సర్పంచు నీలకంత ఆధ్వర్యంలో గిరి మల్లేష్ గౌడ్‌కు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని దేగలహాల్ గ్రామ సర్పంచు నీలకంత మాట్లాడుతూ 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు లక్ష్మిస్వామి, రఘురెడ్డి, నాగరాజు, దౌల్తాపురం రామాంజనేయులు, వన్నూరుస్వామి, లోకేష్‌లు పాల్గొన్నారు.

ట్రాక్టర్లకు..జేసీబీకి అపరాధ రుసుము విధింపు

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : నందవరం మండలంలో గత నెల 27న గరసు తరలిస్తున్న 8 ట్రాక్టర్లతో పాటుగా జేసీబీని రెవెన్యూ సిబ్బంది సీజ్ చేసి తమ చర్య నిమిత్తం గనుల శాఖకు అప్పగించడం జరిగిందని జిల్లా భూగర్భ గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి రాజశేఖర్ తెలిపారు.శనివారం ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10 వేలు, జేసీబీకి రూ.25 వేల అపరాధ రుసుం విధించినట్లు ఆయన మీడియాకు తెలిపారు. అపరాధ రుసుము కింద మొత్తం రూ.1.05 లక్షలు వసూలు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా సరే అధికారుల అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

స్నేహితుని కోసం ఆపదలో మేము సైతం

విశాలాంధ్ర-కోసిగి : సొంత అన్న,తమ్ముని బంధువులని పట్టించుకోని ఈరోజుల్లో ఆపదలో మేముసైతం ఆదుకుంటామంటూ2002-2003 10వ తరగతి పూర్వ విద్యార్థులు అంటున్నారు.స్నేహానికి ప్రాధాన్యమిస్తూ తమతో కలిసి చదివిన స్నేహితుడికి ఆపద వచ్చిందని తెలిసి తమ సొంత కష్టార్జితంతో ఆర్థిక సహాయం అందజేశారు.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బెళగల్ గ్రామానికి చెందిన వికలాంగుడు అయిన కురువ.ఉరుకుంద డిగ్రీ,బిఈడి వరకు చదువుకొని ఇంటిదగ్గర ట్యూషన్ చెప్పుకొని జీవనం సాగిస్తున్నాడు.గత వారం క్రితం హైబీపీ వచ్చి కాలు,చేయి పడిపోయింది. ఏమి దిక్కుతోచని స్థితిలో కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ తీసుకొని వెళ్లారు. పరిస్థితి విషమించడంతో ఐసీయూకి తరలించారు. మూడు నాలుగు రోజులు ఆలోచన లేకుండా పడిపోయాడని మాటలు కూడా రాలేక పోయాయని కుటుంబీకులు తెలిపారు.విషయం తెలుసుకున్న తమ బ్యాచ్ విద్యార్థులు సొంత డబ్బులు పోగు చేసి రూ 30 వేలు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికెళ్లి శనివారం అందించారు.మేమున్నామంటూ ధైర్యంగా ఉండాలంటూ పూర్వ విద్యార్థులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ,చిదానంద రామాంజనేయులు, దినేష్, హనుమంతు, హుస్సేన్ భాషలు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు ఫలితాలకు ఇక రెండే రోజులు

నరాలు తెగే ఉత్కంఠ - గెలుపుపై భారీగా పందేలు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : మరో రెండురోజుల్లో ఫలితాలు వెలువడనుండటంతో ప్రజల్లో నరాలు తెగే ఉత్కంట నెలకొంది. విజయం తమదే అంటూ ఇరుపార్టీల నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 7 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో 2019 ఎన్నికలలో వైసీపీ క్వీన్‌స్వీప్ చేసింది. ఈసారి ఎలాగైనా గెలవాలని ఇరుపార్టీల నాయకులు పట్టుదలతో ఉన్నారు. జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోరు హెూరాహెూరీగా జరిగింది .గత ఎన్నికల కంటే ఈసారి అధికశాతం ఓట్లు పోలైనాయి. జిల్లాలో కర్నూలు, పాణ్యం, పత్తికొండ, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాలపై బారీ ఎత్తున బెట్టింగ్ జరుగుతుంది. టీడీపీ- వైసీపీ నేతలు విజయం తమదే అంటూ ధీమాతో ఉన్నారు. లక్షలాధిరూపాయలు బెట్టింగ్ పెట్టుకుంటున్నారు. ముఖ్యంగా కర్నూలు, పత్తికొండ, పాణ్యం నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో అధికారంలోకి వైసీపీ వస్తుందని ఆపార్టీ నేతలు బెట్టింగ్ పెడుతుండగా కూటమి అధికారంలోకి వస్తుందని బెట్టింగ్‌లు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తుంది. పాణ్యం నియోజకవర్గంలో గౌరు చరితారెడ్డి విజయం సాధిస్తుందని ఒక నేత 25లక్షలు బెట్టింగ్ పెట్టినట్లు పుకార్లు వస్తున్నాయి. జిల్లాలో టీ దుఖానాలు, రచ్చకట్టలు, ప్రతి నలుగురు కలసిన చోట ఇదే చర్చ జరుగుతుంది. ఈ ఎన్నికలలో ఎవరు గెలుస్తారు అన్నదానిపై చర్చ జరుగుతుంది. మరో రెండురోజుల్లో కౌంటింగ్ జరగ నుండగా గెలుపుపై గ్రామాల్లో ఉత్కంట నెలకొంది. గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైతే జిల్లా అంతా 144సెక్షన్ పెట్టెందుకు సిద్దమని ప్రజలు అల్లర్లకు, గొడవలకు తావివ్వకుండా ఉండాలని జిల్లా అధికారులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీహనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-హెూళగుంద : శ్రీ అగ్రహార ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను అగ్రహార ఆంజనేయ స్వామి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పురోహితులు దీప, దూప, నైవేద్యంతోపాటు అభిషేకాలు, పూల అలంకరణలు, అర్చనలతో పూజించారు .భక్తులకు పురోహితులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు .భక్తులతో ఆలయం కిటకిటలాడింది అగ్రహార ఆంజనేయస్వామి సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు రాత్రి భజనకార్యక్రమాలు జరిగాయి .మండలంలోని అన్ని గ్రామాల్లో ఆంజనేయస్వామికి భక్తులు ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

అధికారులారా.. కార్మికుల కడుపు కొట్టొద్దు -ఐఎన్టీయూసీ అధ్యక్షులు బతకన్న

విశాలాంధ్ర- జిల్లా పరిషత్తు : కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కార్మికుల కడుపు కొట్టొద్దని జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు బి.బతకన్న మున్సిపల్ అధికారులను కోరారు.శనివారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు విన్నవించుకొనడమేమనగా అయ్యా ఇప్పుడున్న కార్మికులను తీసివేస్తామంటున్నారు.. మన కర్నూలు పట్టణ విస్తరణ పెరిగిపోతుంది ఇప్పుడున్న కార్మికులు కాలువలు పూడికలు తీసివేయడానికి రోడ్ల క్లీనింగ్ చేయడానికి చాలడం లేదు చాలా కాలం నుంచి అసలు కాలువలలో పూడికలు తీయడం లేదు అధికారులను అడిగితే స్టాఫ్ తక్కువగా ఉంది పూడిక తీసుకువెయ్యడానికి కార్మికులు సరిపోవడం లేదు అని అంటున్నారు. కానీ యిప్పుడు పనిచేస్తున్న 180 మంది కార్మికులని తీసివేస్తామని అంటున్నారు కర్నూలు పట్టణంలో ఇప్పటికే చాలా ఫ్యాక్టరీలు, పేపర్ మిల్లు, కార్బైడ్ కంపెనీ, బిర్లా కంపెనీలు గతంలో ఉన్న ఫ్యాక్టరీలన్నీ బందు చేసినారు. చాలామంది చదువుకున్న వారు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. అలాంటి వారిని మున్సిపాల్ కార్పొరేషన్ కాలువలో పూడిక తీసివేయడానికి అడిగితే వారి యొక్క చదువులు పక్కన పెట్టి కూడా మాకు జీవన ఉపాధి ఉంటే చాలు అని మేము ఏ పనైనా చేస్తామని ముందుకు వచ్చి కార్పొరేషన్ వారు అప్పజెప్పిన పనిని చేస్తూ జీవిస్తున్నారు. అయితే ఇప్పుడు వారిని తొలగించినచో వారి యొక్క పరిస్థితి ఏంటి? వారిని మున్సిపార్టీలో పనిచేయడానికి తీసుకునేటప్పుడు మిమ్మల్ని తీసివేయమని మీకు పర్మనెంట్ అవుతుందని అబద్ధపు మాటలు చెప్పి వారిని పనిలోకి పెట్టుకున్నారు. వారు గతంలో ఇతర పనులు వదిలేసి మీ దగ్గరికి వచ్చినందుకు ఇదేనా మీరిచ్చే బహుమానం గతంలో కూడా చాలామంది కార్మికులను ఈ విధంగా పనిచేయడానికి పెట్టుకొని వారిని తీసివేయడం జరిగింది. ఇప్పుడు వీరికి కూడా అదే పరిస్థితి ఏర్పడింది కాబట్టి కార్పొరేషన్ అధికారులారా కార్మికులని తీసివేసే నిర్ణయాలు మానుకోండి ఒక కార్మికుని మీద కుటుంబ భారం ఉంటుంది. వారి పరిస్థితి ఏమైతదో తెలియదు కాబట్టి కార్మికుల మీద దయవుంచి కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న మీ నిర్ణయాన్ని విరమించుకోవాలని జిల్లా ఐ ఎన్ టి యు సి తరఫున కోరుతున్నామన్నారు.

ఒకవేళ మీ నిర్ణయం ఆ విధంగానే ఉంటే కార్మికుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున అన్ని కార్మిక సంఘాలను కలిసి ధర్నాలు నిరసనలు చేపడుతామని బతకన్నగారు తెలియజేశారు.

లెక్కింపు ప్రక్రియకు క్షుణ్ణంగా తెలుసుకోవాలి -జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనలను గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన కౌంటింగ్ సిబ్బందిని ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ నిర్వహణపై కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్స్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ పై రూపొందించిన మెటీరియల్ ను పూర్తి స్థాయిలో చదువుకొని నియమ నిబంధనల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని కలెక్టర్ కౌంటింగ్ సిబ్బందిని అదేశించారు. మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు, ఒకవేళ తీసుకొని వస్తే అక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్స్ వద్దే వాటిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఈవిఎం కౌంటింగ్ హాల్లో 14 టేబుల్స్ ఉంటాయని, పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్యను బట్టి కౌంటింగ్ సమయంలో తేడా ఉంటుందన్నారు. రౌండ్ల వారీగా ప్రతి రౌండ్ పోల్ వివరాలను గట్టిగా ఏజెంట్లకు వినపడేలా అభ్యర్థుల వారీగా చదవాలన్నారు. ఈవిఎం కౌంటింగ్ సమయంలో కంట్రోల్ యూనిట్ ను ఔటర్ కేస్ లో ఉంచి కౌంటింగ్ సిబ్బంది ఇవ్వడం జరుగుతుందని, సీల్స్ తొలగించేటప్పుడు అడ్రెస్ ట్యాగ్ దారం దగ్గర మాత్రమే కత్తిరించాలని, గ్రీన్ పేపర్ సీల్ మీద ఉన్న నెంబర్ కట్ చెయ్యకుండా జాగ్రత్తగా సీల్ తొలగించాలని కలెక్టర్ కంట్రోల్ యూనిట్ చూపిస్తూ సిబ్బందికి అవగాహన కల్పించారు. కౌంటింగ్ తరువాత సదరు ట్యాగ్స్ తో మళ్లీ సీల్ చేసే అవకాశం ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి బయటికి తెచ్చిన 17సి, కంట్రోల్ యూనిట్ మీద ఉన్న సీరియల్ నెంబర్ ను ముందుగా సరిపోల్చుకోవాలని స్ట్రాంగ్ రూమ్ నుంచి బయటకు తీసిన 17సి మాత్రమే ఫైనల్‌గా పరిగణించబడుతుందని ఏజెంట్లకు వివరించాలన్నారు. కౌంటింగ్ సమయంలో కంట్రోల్ యూనిట్ ఆన్ చేసినప్పుడు డిస్ప్లే రాకపోతే ఆర్ఓకు సమాచారం ఇచ్చి ఆ రౌండ్‌కు సదరు సిబ్బంది ఖాళీగా ఉంటారే తప్ప ఇంకొక మెషీన్ తెచ్చి కౌంట్ చేయడం జరగదన్నారు. డిస్ప్లే లో ఇన్వాలిడ్ అని వస్తే సిఆర్సి చేయలేదని అప్పుడు టోటల్ బటన్ నొక్కి 17సి, ఈవిఎంలో ఉన్న ఓట్లును సరిచూసుకున్న తరువాత మాత్రమే క్లోజ్ బటన్ నొక్కి రిజల్ట్ బటన్ నొక్కాలన్నారు. కౌంటింగ్ సమయంలో సిబ్బందికి వారి టేబుల్స్ వద్దకే భోజనం అందజేస్తామని కౌంటింగ్ కు అంతరాయం కలగకుండా సిబ్బంది సహకరించుకుంటూ కౌంటింగ్ పనులను పూర్తి చేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కి ముందు బ్యాలెట్ ఔటర్ కవర్ ఓపెన్ చేసినప్పుడు డిక్లరేషన్, బ్యాలెట్ ఉందా లేదా అని చెక్ చేయాలన్నారు.. ఒకవేళ డిక్లరేషన్ లేకపోతే ఇన్వాలిడ్ అని, డిక్లరేషన్ ఉండి అందులో ఓటరు సంతకం ఉంటే వ్యాలిడ్ అని తెలిపారు.. ఒకవేళ ఓటరు సంతకం లేకపోతే ఇన్వాలిడ్‌గా పరిగణించబడు తుందన్నారు. తరువాత గెజిటెడ్ అధికారిసీల్, సంతకం ఉందా లేదా అని చెక్ చేసుకోవాలన్నారు. ఒకవేళ గెజిటెడ్ అధికారి సంతకం ఉండి డెసిగ్నేషన్ (హెూదా)ను చేతితో వ్రాసినా లేదా సీల్ స్టాంప్ ఉన్నా అది వ్యాలిడ్ గా పరిగణించవచ్చని తెలిపారు.. ఒకవేళ సంతకం కింద డెసిగ్నేషన్ సీల్ లేకపోతే, రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలన్నారు.డమ్మీ పోస్టల్ బ్యాలెట్ లను ప్రదర్శించి ఏది వ్యాలిడ్, ఏది ఇన్ వ్యాలిడ్ అని అవగాహన కల్పించారు.అనంతరం ఈవిఎం కౌంటింగ్ నిర్వహణపై ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు సిద్దలింగమూర్తి సోమశేఖర్ రెడ్డి, పోస్టల్ బ్యాలెట్ పై పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సలీంబాషా పోస్టల్ బ్యాలెట్ లో సరైన ఓటును గుర్తించడానికి అవసరమైన ఉదాహరణలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందికి కౌంటింగ్ పై అవగాహన కల్పించారు.సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు సోమశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్, సిద్దలింగమూర్తి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సలీంబాషా, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4న కౌంటింగ్ కు సర్వం సిద్ధం

సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మీర్ తారిఖ్ అలీ

విశాలాంధ్ర -కర్నూల సిటీ : సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ ఈ నెల 4వ తేదిన జరగనున్న సందర్భంగా అందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మీర్‌తారిఖ్‌అలీ పేర్కొన్నారు.స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ నిర్వహణ ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మీర్ తారిఖ్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2024 సంబంధించి జూన్ 4న వెలువడనున్న ఫలితాల నేపథ్యంలో కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధం అయినట్లు ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల పరిశీలకులు మీర్‌తారిఖ్‌అలీ వెల్లడించారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. క్రియాశీలకమైన సందర్భంలో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఎలా ముందుకు వెళ్లాలనే విషయాలను వారికి వివరించారు. పరిస్థితులకు అనుగుణంగా అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వకూడదని అన్నారు. గత వైఫల్యాలు ఏమైనా జరిగివుంటే పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వివరించారు. ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లకు సంబంధించి నియోజకవర్గం వారీగా రిటర్నింగ్ అధికారులతో చర్చించి ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు.సమావేశంలో ఆదోని రిటర్నింగ్ అధికారి శివ్ నారాయణ్ శర్మ, పత్తికొండ రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలి, మండల పరిధిలోని పగిడిరాయిలో గ్రామపెద్దల సమక్షంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పగిడిరాయి గ్రామంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో వై.సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీదేవికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.అలాగే మండల కేంద్రమైన తుగ్గలిలో పూజారి ప్రహ్లాద్ సమక్షంలో ఉదయం పూజలు నిర్వహించారు.ఇక్కడికి భక్తులు బళ్లారి, హైదరాబాద్, ఆదోని ఇతర ప్రదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం తుగ్గలి పురవీధుల్లో ఆంజనేయ స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

4న ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం-ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మీర్‌తారిఖ్‌అలీ



విశాలాంధ్ర-ఆదోని : సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ ఈనెల 4న జరగనున్న సందర్భంగా అందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మీర్ తారిఖ్ అలీ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ నిర్వహణ ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మీర్ తారిఖ్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2024 సంబంధించి 4న వెలువడనున్న ఫలితాల నేపథ్యంలో కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధం అయినట్లు ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల పరిశీలకులు వెల్లడించారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశమై పలు కీలకసూచనలు చేశారు. క్రియాశీలకమైన సందర్భంలో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఎలా ముందుకు వెళ్లాలనే విషయాలను వారికి వివరించారు. పరిస్థితు లకు అనుగుణంగా అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. గత వైఫల్యాలు ఏమైనా జరిగివుంటే పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వివరించారు. ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లకు సంబంధించి నియోజకవర్గం వారీగా రిటర్నింగ్ అధికారులతో చర్చించి ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఆదోని రిటర్నింగ్ అధికారి/సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, పత్తికొండ రిటర్నింగ్ అధికారి/ఆర్డీఓ రామలక్ష్మి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 02, జూన్ 2024

లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి- రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య

విశాలాంధ్ర-కల్లూరు: పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిని నారపురెడ్డి మౌర్య తెలిపారు.శనివారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి ఇంజనీరింగ్ బ్లాక్ లోని కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజనీరింగ్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించి ఎంట్రీ రిజిష్టర్ లో సందర్శనకు వచ్చిన ప్రతి అధికారి సంతకం తప్పనిసరిగా చేయాలని తెలిపారు. అనంతరం కౌంటింగ్ హాలును పరిశీలించి అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటు సిసి కెమెరాల పర్యవేక్షణలో పూర్తి ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందన్నారు. పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ హాలులో 14 టేబుల్స్ ఏర్పాటు చేశామని తద్వారా 26 రౌండ్లలతో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు రౌండ్స్ వారిగా మీడియా సెంటర్ కు చేరవేసి సమాచార పౌర సంబంధాల శాఖ వారిచే మీడియాకు రిలీజ్ చేయడం జరుగుతుందని వెల్లడించారు ఆమెతోపాటు కల్లూరు తాసిల్దార్ మునివేలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కి ప్రత్యేక పూజలు చేసి ఆశిస్సులు పొందారు. పట్టణంలోనే కాక మండలంలోని అమడాల, బిజినవేముల, లింగాల గ్రామాల్లో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేసి చేశారు.

ఓట్ల లెక్కింపు రోజున హింసాత్మక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

మీడియా సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర - నంద్యాల: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఈ నెల 4న నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి మీడియా విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్జిఎం ఇంజనీరింగ్ కాలేజీలో నందికొట్కూరు, శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గాలు, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీలో నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు, ఫార్మసీ కాలేజీలో డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ నెల 4వ తేదీ ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు అనంతరం అరగంటకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు జారీ చేసిన పాసులు తీసుకొని గంట ముందు వచ్చేలా రెండు పర్యాయాలు సమావేశం నిర్వహించి తెలియజేశామన్నారు. మొదటి రాండ్మైజేషన్ పూర్తయిన కౌంటింగ్ సిబ్బందికి మొదటి ధఫా శిక్షణ ఇచ్చామని, ఈనెల 3వ తేదీ రెండవ రాండ్మైజేషన్ పూర్తి చేసి వెంటనే రెండవ దఫా శిక్షణ ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఒక కౌంటింగ్ హాలు, పార్లమెంటు సెగ్మెంట్ కు మరొక కౌంటింగ్ హాల్ చొప్పున 12 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేకంగా మరొక కౌంటింగ్ హాల్ ను కూడా సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి హాల్ కు 14 టేబుల్ చొప్పున... రౌండ్ల వారీగా అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలను మీడియాకు వెల్లడిస్తామన్నారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 74 టేబుళ్లు, పార్లమెంటుకు 75 టేబుళ్లు.... పోస్టల్ ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 21 టేబుళ్లు, పార్లమెంటుకు 17 టేబుళ్ల చొప్పున ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఓట్ల లెక్కింపు ఉత్కంఠ ఫలితాల వెల్లడి జూన్ 4వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ పరిసరాల పరిధిలో ఈనెల 7వ తేదీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందని నలుగురు వ్యక్తులు మించి ఎవరు కూడా గుమికూడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఏ విధంగా పోలింగ్ జరిగిందో అదే రీతిలో కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కౌంటింగ్ సందర్భంగా రాజకీయ పార్టీలు, ప్రజలు పాటించాల్సిన నియమ నిబంధనలపై వివరించామన్నారు. హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లు మినహా ఇతరులెవ్వరికి కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ మరియు 30 పోలీసు ఆక్ట్ అమలులో ఉంటుందన్నారు. కౌంటింగ్ కు వచ్చే సిబ్బంది మొబైల్స్, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు అనుమతించమన్నారు. ఏజెంట్లు ఒక్కసారి కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించిన తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు బయటకు వెళ్లడానికి వీలు లేదని... ఏదైనా అనారోగ్య సమస్యలు ఉంటే ముందుగానే వాటికి సంబంధించిన మందులు వెంట తెచ్చుకోవాలన్నారు. నియోజకవర్గాల నుండి వచ్చే ఏజెంట్లు తప్ప మిగిలిన వారిని ఎవరిని అనుమతించమని ఎస్పీ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ఊహాజనిత వార్తలను నమ్మి ఎట్టి పరిస్థితుల్లో వాటికి స్పందించరాదన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు, పోస్టులు పెట్టి ఏదైనా గొడవలకు కారణమైతే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, క్రాకర్స్ (టపాకాయలు) కాల్చుటకు అనుమతిలేదన్నారు. టపాసులు మరియు ఇతర పేలుడు పదార్థాలను ఎక్కడ కూడా నిలువ ఉంచుకోకూడదని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎస్పీ, ఒక అదనపు ఎస్పీ, డిఎస్పిలు -4, సిఐలు -23, ఎస్ఐలు 35, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు 68, పీసీలు- 133, హెూం గార్డులు 101 మంది విధులలో ఉంటారన్నారు. వీరితో పాటు స్పెషల్ పార్టీ, బిఎస్ఎఫ్ బలగాలు, ఎఆర్ సిబ్బంది, ఎపిఎస్పి సిబ్బంది కూడా విధులలో ఉంటారన్నారు. జిల్లాలోని 75 సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు పికెట్ లు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిదిలో పెట్రోలింగ్ పార్టీ, స్పెషల్ పార్టీ టీంలను ఏర్పాటు చేసామన్నారు.పార్టీ కార్యాలయాలవద్ద, ప్రదాన పార్టీ అభ్యర్థుల ఇళ్ల వద్ద పోలీసు భద్రతా ఏర్పాట్లు చెయ్యడం జరిగిందన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి వచ్చే మార్గాలలో కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. ఆర్జిఎం, శాంతిరామ్ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల ప్రాంతం మొత్తం కౌంటింగ్ వరకు రెడ్ జోన్ గా ఏర్పాటు చేసి ఆ మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్య వ్యక్తులెవరూ డ్రోన్ లను ఎగురవేయరాదని... నిభంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. కౌంటింగ్ కు హాజరయ్యే అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులకు చెందిన వాహనాలు ఆర్జీయం హాస్టల్ క్యాంపస్ లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. శ్రీశైలం, నంద్యాల, ఆళ్లగడ్డ, నందికొట్కూర్ నియోజకవర్గాలకు సంబంధించిన వారి వాహనాలు పార్టీల వారిగా కేశవరెడ్డి స్కూల్ లో నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. డోన్, బనగానపల్లి నియోజకవర్గాలకు చెందిన టిడిపి పార్టీకి చెందిన వాహనాలు బీసీ వెల్ఫేర్ స్కూల్ లో, డోన్, బనగానపల్లి నియోజకవర్గాలకు చెందిన వైకాపా పార్టీకి సంబందించిన వాహనాలు ఎస్టీ వెల్ఫేర్ స్కూల్ లో పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ వివరించారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కనుల పండువగా హనుమాన్ జయంతి వేడుకలు

▶ హనుమంతుడి ఆలయాలకు పోటెత్తిన భక్తులు ▶ అన్నదాన సేవ కార్యక్రమంతో భక్తి చాటుకున్న దాతలు

విశాలాంధ్ర-కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమాన్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని యువత పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.కోడుమూరు హనుమాన్ జయంతి శోభాయాత్ర కమిటీ సభ్యులు నర్రా నాగేశ్వరరావు,తాయప్ప,కిరణ్,నటరాజ్,అశోక్,కిరణ్ నాయుడుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వాహనానికి ముందు బాగాన హనుమన్ చిత్రపటం ఏర్పాటుచేసి జైశ్రీరామ్..జైశ్రీరామ్ అంటూ యువకులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో బైక్ లకు జెండాలు కట్టుకొని భారీ ర్యాలీ చేపట్టారు.మండలంలోని ఆయా గ్రామాల్లోని పలు ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం హనుమాన్ జన్మోత్సవ వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారికి అభిషేకాలు, సింధూరపూజ,ఆకుపూజ,వడమాలలు వంటి ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆయా దేవాలయాల్లో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.పట్టణంలోని టిడిపి కాలనీలోని అభయాంజనేయ స్వామి, మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఉన్న ఆంజనేయస్వామి, స్థానిక చిన్న బోయగిరిలోని వీరాంజనేయ స్వామి ఆలయాల వద్ద నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు.భక్తులు సాయంత్రం స్థానిక కోటవీధిలోని మాధవాంజనేయ స్వామి ఆలయం నుంచి పట్టణ పురవీధుల గుండా స్వామివారికి పల్లకీ సేవ నిర్వహించారు.

వెంకటగిరి గిడ్డాంజనేయస్వామిని దర్శించుకున్న కోట్ల హర్ష

శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మండలంలోని వెంకటగిరి గ్రామంలో వెలసిన శ్రీ గిడ్డాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.శనివారం ఉదయం గ్రామానికి చేరుకున్న కోట్ల హర్ష, కోడుమూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌లకు వైసీపీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.

విశాలాంధ్ర- కల్లూరు: హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని భక్తులు ఆంజనేయస్వామి గుడిలకు కుటుంబ సమేతంగా వెళ్లి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు శనివారం మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలోని జాతీయ రహదారి 44 పక్కన వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. అలాగే కొమ్ముచెరువు ఆంజనేయ స్వామికి భక్తులు పెద్దఎత్తున పూజ కార్యక్రమాలు చేసేందుకు తరలి వెళ్లారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల సందడితో దేవాలయ పరిసర ప్రాంతం కితకితలు ఆడింది స్వామివారికి ధూప దీప నైవేద్యాలు పెట్టి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు భక్తులు దేవాలయాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు భక్తుల సౌకర్యార్థం టెంట్లు నీడ వసతిని మంచినీరు తదితరకాల సౌకర్యాలు కల్పించారు.

ఉయ్యాలవాడ: మండలంలోని ఆర్.జంబులదిన్నె, ఉయ్యాలవాడ, నర్సిపల్లె గ్రామాల్లోని పలు దేవాలయాల్లో వెలిసిన అభయాంజనేయ స్వామికి శనివారం జన్మోత్సవ వేడుకలు ఘనంగా ప్రజలు నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి అభిషేకాలు, సింధూరపూజ, ఆకుపూజ, అలంకారం, వడమాల, అనంతరం సామూహిక కుంకుమార్చనలు చేసి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. అర్చకులు లక్ష్మణస్వామి, భాస్కరశర్మలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉయ్యాలవాడ అభయాంజనేయ స్వామి ఆవరణలో నిర్వాహకులు, నర్సిపల్లి గ్రామ సమీపంలో ఉన్న మెట్ట వద్ద ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ పల్లె గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

కొలిమిగుండ్ల : మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ప్రజలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కోరిమానుపల్లి, మీర్జాపురం,నందిపాడు, ఇటిక్యాల,అంకిరెడ్డిపల్లి,తిమ్మనాయుని పేట,కొలిమిగుండ్ల,పెట్నికోట, కనకాద్రి పల్లి తదితర గ్రామాలలోని ఆంజనేయ స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. స్వామి వారికి అభిషేకాలు కుంకుమార్చన ఆకు పూజ తదితర పూజలు నిర్వహించారు. కోరుమానుపల్లి, ఇటిక్యాల, మీర్జాపురం, నందిపాడు తదితర గ్రామాలలో విచ్చేసిన భక్తులకు అన్నదానం గావించారు.

అభయాంజనేయస్వామికి విజయడెయిరీ చైర్మన్ పూజలు

ఆళ్లగడ్డ: పట్టణంలోని పాతబస్టాండులో వెలసిన అభయాంజనేయస్వామికి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం విజయడెయిరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి పూజలు జరిపారు. ఎస్వి జగన్మోహన్ రెడ్డి ఆలయానికి చేరుకోగానే ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధంరెడ్డి భాస్కరరెడ్డి, రాజారెడ్డి, ప్రతాపరెడ్డి, చక్రపాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కి ప్రత్యేక పూజలు చేసి ఆశిస్సులు పొందారు. పట్టణంలోనే కాక మండలంలోని అమడాల, బిజినవేముల, లింగాల గ్రామాల్లో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేసి చేశారు.

ప్యాపిలి : పట్టణంలో శనివారం నడిమిగేరి ఆంజనేయస్వామి, వెంకన్న బావి ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

బనగానపల్లె: పట్టణంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, రవ్వలకొండపై వెలసిన శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవస్థానము, కొండపేట శ్రీ పెద్ద ఆంజనేయ స్వామి దేవస్థానాలు ఆలయ కమిటీల ఆధ్వర్యంలోశుక్రవారం రాత్రి నుంచే విద్యుద్దీపాలంకరణలతో ముస్తాబయ్యాయి. శనివారం ఆలయ ప్రధాన అర్చకులతో వివిధ ఫలపుష్పాలతో శోభాలంకృతుడై ఉదయార్చన సేవలు, పంచామృతాభిషేకలతో పూజలు అందుకున్న స్వామివారిని ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కి ప్రత్యేక పూజలు చేసి ఆశిస్సులు పొందారు. పట్టణంలోనే కాక మండలంలోని పలుకూరు, పాతపాడు, నందవరం గ్రామాల్లో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేసి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి కి శనివారం ఉదయము 9 రకాల పండ్ల రసములతో, అభిషేకము అర్చన, సుగంధ ద్రవ్యములతో అభిషేకము, ఆకు పూజ, తీర్థ ప్రసాదముల వినియోగము వైభవముగా నిర్వహించడం జరిగిందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగ సత్యనారాయణ తెలియజేయడం జరిగినది. అదేవిధంగా 12వ వార్డు మారుతి నగర్ లోని ఆంజనేయస్వామి దేవాలయం నందు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి ఆహ్వానం మేరకు నందికొట్కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ముందుగా ఆయనకు దేవాలయ సిబ్బంది శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎల్లయ్య, ఆచారి భరత్, వాసవి సేవాదళ్ అధ్యక్షులు కృష్ణమూర్తి, సభ్యులు మరియు మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఈపూరు నాగ కుమారి సభ్యులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి చిత్రపటంతో గ్రామ పురవీదుల గుండా మేళతాలతో ఊరేగిస్తూ గ్రామ శివారులో ఉన్న శ్రీ పాతూరు ఆంజనేయస్వామి దేవాలయం వరకు తీసుకెళ్లారు. అనంతరం స్వాముల వారికి ఆలయ పూజారులు బసవరాజు ఆకుపూజ, కుంకుమార్చన, బిల్వార్చన, పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఉచిత అన్నదాన కార్యక్రమం, కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు లింగన్న, కృష్ణమూర్తి, హనుమన్న, బయప్ప, రామాంజిని, బజారి, వెంకటేశ్ నారాయణ, రంగన్న, గుంటెప్ప, గణేష్, చిరంజీవి, నాగరాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండలంలోని పాత బస్టాండ్ లో ఉన్న శివాలయం నందు హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక అలంకరణతో యజ్ఞ యాదాదులతో భక్తులు స్వామివారిని పూజించుకొని ఆ హనుమంతుడిని మనస్ఫూర్తిగా భక్తులు ప్రార్థించడం జరిగింది.

పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో సీఎంగా జగన్మోహన్ రెడ్డి, మంత్రాలయంలో ఎమ్మెల్యేబాలనాగిరెడ్డి నాల్గోసారి ఎమ్మెల్యేగా గెలవాలని శనివారం శ్రీ ఆంజనేయస్వామికి వైసీపీ నాయకులు రంగముని, అల్లయ్య, చిన్న భీమరాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి 111 టెంకాయలు కొట్టారు. ఆంజనేయస్వామి ఆశిస్సులతో ఖచ్చితంగా మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

వెల్దుర్తి: శనివారం శ్రీ హనుమాన్ జయంతి సంధర్భంగా వెల్దుర్తిలోని జాతీయ రహదారి వద్ద నిర్మించిన 51 అడుగుల అభయాంజనేయ స్వామి వద్ద పూజా కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. గురుస్వామి రామాంజినేయులు అద్వర్యంలోఈపూజాకార్యక్రమాలునిర్వహించారు. ఉదయం స్వామి వారి ఉత్సవ విగ్రహనికి అభిషేకం చేశారు. అనంతరం హనుమాన్ చాలిసాను 27 సార్లు పాడారు. వివిధ దార్మిక సంస్థల పీఠాధిపతులు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత స్వామి వారిని పల్లకిలొ ఉంచి గుడి చుట్టూ ఊరేగించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, వెల్దుర్తి సోసైటీ అధ్యక్షులు కంగాటి వంశీధర్ రెడ్డి, జిల్లా తెదెపా నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి, మండల తెదెపా అధ్యక్షులు బలరాం గౌడ్, వైసిపి పట్టణ కన్వినర్ వెంకటనాయుడుతో పాటు లలిత పీఠం మేడా సుబ్రమణ్యం, రుక్మిణి పాండురంగ పీఠాధిపతి ఎల్లప్ప స్వామి, భీమలింగేశ్వర స్వామి లక్ష్మిరెడ్డి, చౌట్కూరు సుంకులమ్మ కుమార స్వామి, రామిరెడ్డి తాత సంస్థానం అధ్మక్షులు రామ చంద్రా రెడ్డి , అన్నమయ్య సేవా ట్రస్టు కోఅర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, గోదా రంగదామం భక్త బృందం, గుత్తి వెంకటేశ్వర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: మం డల కేంద్రమైన తుగ్గలి, మండల పరిధిలోని పగిడి రాయిలో గ్రామపెద్దల స మక్షంలో హనుమాన్ జ యంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. పగిడి రాయి గ్రామంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో వై.సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీదేవికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.అలాగే మండల కేంద్రమైన తుగ్గలిలో పూజారి ప్రహ్లాద్ సమక్షంలో ఉదయం పూజలు నిర్వహించారు.ఇక్కడికి భక్తులు బళ్లారి, హైదరాబాద్, ఆదోని ఇతర ప్రదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు.